క్లుప్తంగా

జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల తండాలో మంగళవారం జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆధార్, వికలాంగుల పెన్షన్, వృద్ధాప్య పింఛన్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఐసీడీఎస్ పోషణ్ అభియాన్, తదితర పథకాలపై వివరించారు. ఎంపీడీవో వాజిద్, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఏపీఎం నర్సయ్య, ఏపీవో శ్రీహరి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వేములవాడ: డాక్టర్స్ డే సందర్భంగా బోయిన్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా ఐఎంఏ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫాగ్సీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఐఎంఏ అధ్యక్షుడు నాగమల్ల శ్రీనివాస్, ఫాగ్సీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.పద్మలత, అభినయ్, స్రవంతి, స్వప్న, సంతోష్, రమణారావు, వైద్యులు నల్ల మధు, ఆర్.తిరుపతి, రజని, గోపీనాథ్, సతీశ్, రాజేందర్, అజిత్‌కుమార్, నాగార్జున, శశిధర్, సుమన్‌మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల ఆడిటింగ్

ముస్తాబాద్: ముస్తాబాద్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆడిటింగ్‌ను డీపీఎం శ్రీనివాస్ మంగళవారం చేపట్టారు. మండలంలోని 21 కొనుగోలు కేంద్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో సేకరించిన ధాన్యం, నిర్వహణ ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏపీఎం దేవరాజు, సీసీలు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలి

ముస్తాబాద్: ప్రభుత్వం చేపట్టిన బడిబాట విజయవంతమైందని పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎంఈవో రాజిరెడ్డి అన్నారు. మండలవనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలన్నారు. మధ్యాహ్నభోజనం సక్రమంగా నిర్వహించాలన్నారు.

బెల్ట్‌షాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్

తంగళ్లపల్లి: మండలంలోని బెల్ట్‌షాపు నిర్వాహకులకు ఎస్సై ఉపేంద్రా చారి పోలీస్‌స్టేషన్ వద్ద మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే బైండోవర్ చేస్తామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుతప్పవన్నారు.

మొక్కలు నాటిన ఎస్సై

ఇల్లంతకుంట: వన మహోత్సవంలో భాగంగా మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై సిరిసిల్ల అశోక్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. ఏఎస్‌ఐ పసియొద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



తంగళ్లపల్లి: ట్రాక్టర్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నామని కార్యవర్గ సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా బొల్లి రామ్మోహన్, అధ్యక్షుడిగా చందా భాస్కర్, ఉపాధ్యక్షులుగా బండి మల్లేషం, చింతపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బెంద్రం పవన్ రెడ్డి, కోశాదికారిగా నల్యాల పూర్ణచందర్, సహాయ కార్యదర్శులుగా యాదగిరి, ప్రభాకర్, ఆనంద్, మహేష్, గంగారెడ్డిని ఎన్నుకున్నట్లు వారు వివరించారు.

ఎంఈవోకు వినతి

వేములవాడ: బోయినపల్లి మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈవోకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

ఇల్లంతకుంట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రాంచందర్‌రావును నియమించడంపై మంగళవారం బీజేపీ మండల నాయకులు సంబరాలు జరిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మేకల మల్లేశం, కొలనూరు ముత్తక్క, సంతోష్, బత్తిని స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు

- నాసిరకంగా సీసీరోడ్ల పనులు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్



మండలకేంద్రంలో కంకర తేలిన సీసీరోడ్డు

రుద్రంగి: మండలకేంద్రంలో వాడవాడనా సీసీరోడ్డు నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని సీసీరోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. అయితే కొందరు కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీరోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు ఫిర్యాదు

మండలకేంద్రంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వేస్తున్న సీసీరోడ్ల నిర్మాణాలపై కాలనీవాసులు సంబంధిత అధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. కానీ ఆయన క్వాలిటీ చెక్ చేయకుండానే పరిశీలించాం అని సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కానీ సీసీరోడ్డు వేసిన వారం రోజుల్లోనే గుంతలుపడడం, కంకర తేలడంతో ఆగ్రహించిన ఫిర్యాదుదారు జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ఈఎన్సీకి ఫిర్యాదు చేశారు. వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నాణ్యతతో చేపట్టాం



మండలకేంద్రంలో నిర్మించిన సీసీరోడ్ల పనులు నాణ్యతతో చేపట్టాం. అక్కడక్కడ కొంచెం సిమెంట్ లేచి కంకర తేలుతోంది. సీసీరోడ్ల నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాం.
– మనోహర్, పంచాయతీరాజ్ ఏఈ, రుద్రంగి

అర్హులైన కళాకారులకే ఉద్యోగాలు ఇవ్వాలి



సమావేశంలో సంఘం బాధ్యులు

సిరిసిల్లఅర్బన్: రాష్ట్రంలో అర్హులైన కళాకారులకే ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో అనర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులను గుర్తించి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా మాట్ల కుమార్, పొందుర్తి ధర్మేందర్, అధ్యక్షుడిగా కత్తెరపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రామిండ్ల దేవదాసు, మాట్ల అశోక్, మరిపల్లి మనోహర్, గాజర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొందుర్తి ఉమేశ్, సహాయ కార్యదర్శి మిద్దె వినిత్, ప్రచార కమిటీ కార్యదర్శి పండుగ స్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు మహేందర్, సాయికుమార్, సాంస్కృతిక కార్యదర్శులు దేవరాజు, పర్శరాములు, అంజయ్య, సాగర్, కోశాధికారి మల్లేశం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, శేఖర్, జలపతి, మహేందర్, రవీందర్, గోపి తదితరులు ఉన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల శాఖ కన్వీనర్ కొమ్ము రాజశేఖర్ అన్నారు. రామన్నపేట గ్రామంలో జెండా గద్దె నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. కాదాస్ మహేశ్‌చంద్ర శంకర్, పల్లె రవి, కట్కూరి నర్సయ్య, కాదాస్ చంద్రయ్య, ప్రవీణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



హర్షను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట జెడ్పీ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న లింగాల హర్ష రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ట్రయాతలన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 6న హనుమకొండలో జరిగే పోటీల్లో పాల్గొంటాడు. హర్షను వ్యాయామ ఉపాధ్యాయుడు నరేశ్, హెచ్‌ఎం గంగారాం, ఉపాధ్యాయులు అభినందించారు.

యువతి అదృశ్యం



రాధిక

తంగళ్లపల్లి: తంగళ్లపల్లిలోని ఇందిరానగర్‌కు చెందిన యువతి మోతె రాధిక సోమవారం సాయంత్రం అదృశ్యమైనట్లు ఎస్సై ఉపేంద్రాచారి తెలిపారు. ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిందన్నారు. యువతి తల్లిదండ్రులు రేణుక, కనుకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మొక్కలపై ప్రత్యేక శ్రద్ధచూపాలి



సిబ్బందికి సూచనలిస్తున్న డీఆర్‌డీవో శేషాద్రి

వేములవాడరూరల్/చందుర్తి: మొక్కలపై ప్రత్యేక శ్రద్ధచూపాలని డీఆర్‌డీవో శేషాద్రి అన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి, వెంకటాంపల్లి గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి కూలీలకు పలు సూచనలు చేశారు. సరైన జాగ్రత్తలతో మొక్కలునాటాలన్నారు. చందుర్తి మండలం మూడపల్లిలో ప్లాంటేషన్ పనులను తనిఖీ చేశారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవోలు శ్రీనివాస్, రాధ, ఎంపీవో ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన బొలెరో వాహనం

- డ్రైవర్‌పై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ బైపాస్‌రోడ్డుకు ఎదురుగా ఉన్న చెట్టును మంగళవారం తెల్లవారుజామున బొలెరోవాహనం ఢీకొట్టింది. ఇదే స్థలంలో మూడురోజుల క్రితం ఓ కారు ఇంటిని ఢీకొట్టగా ఇంట్లో టీవీ చూస్తున్న ఇద్దరు చిన్నారులు బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. వారం రోజుల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరగడంతో బైపాస్‌రోడ్డుకు ఎదురుగా ఉన్న నివాసాల వారు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ప్రమాదంపై వాగుమడి వెంకటలక్ష్మి ఫిర్యాదుతో బొలెరో వాహనాన్ని అతివేగం, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ వరంగల్‌కు చెందిన పెంటం వెంకటేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

ముస్తాబాద్: మండలంలో 24 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తెర్లుమద్ది, గూడెం గ్రామాల్లో పలువురి ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. దెబ్బతిన్న ఇళ్లను ఆర్‌ఐ రఘు పరిశీలించారు.

బోరుబావి పనులు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పదిరలో ఎంపీ నిధులతో మంగళవారం బోరుబావి తవ్వకం పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి లహరి, శ్రీకాంత్‌రెడ్డి, రజక సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మల్కాపూర్ రోడ్డులో శాతవాహన యునివర్సిటీ ముందున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు అర్హులైన అంధ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు మీడియంలో బోధన ఉంటుందన్నారు. ఉచిత విద్య, భోజన వసతితో పాటు కంప్యూటర్, వివిధ కళల్లో శిక్షణ ఇస్తామన్నారు. 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సులతో పాటు సదరం సర్టిఫికెట్ ఉన్న బాలబాలికల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పలు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అంగన్‌వాడీ టీచర్లు అంధుల ఆశ్రమ పాఠశాల గురించి అవగాహన కల్పించాలన్నారు. అడ్మిషన్ల కోసం 94405 50345 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పోర్చుగల్‌లో ఉద్యోగాలకు ..

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో పోర్చుగల్ దేశంలోని వివిధ పోస్టులకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ లేదా డిప్లొమా చేసిన వారికి హౌజ్‌కీపింగ్ సూపర్‌వైజర్, హౌస్‌కీపర్, వెయిటర్, ఎఫ్‌బీ మేనేజర్ వంటి పోస్టులతో పాటు ఇతర అర్హతలతో మెయింటెనెన్స్ టెక్నీషియన్, ఎగ్జిక్యూటివ్ చెఫ్, కుక్, కిచెన్ అసిస్టెంట్, డిష్ వాషర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఈవెంట్స్ కోఆర్డినేటర్, స్పా థెరపిస్ట్ వంటి ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ప్రతినెలా ఉద్యోగ స్వభావం ఆధారంగా రూ.లక్ష నుంచి రూ.1.5లక్షల వేతనం లభిస్తుందన్నారు. 21 నుంచి 40 ఏళ్ల లోపు వయసు, 2–5 ఏళ్ల పని అనుభవం ఉన్నవారు నిర్దేశించిన వివరాలతో tomcom. rsume@gmail. com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 94400 49937 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

‘సెస్’ను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న వీరారెడ్డి

సిరిసిల్ల అర్బన్: జిల్లాలోని సెస్ సంస్థను రైతులు కాపాడుకోవాలని విశ్రాంత ఏడీ వీరారెడ్డి కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 2007లో అప్పటి సెస్ చైర్మన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని, అందుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. సెస్‌లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, అందుకే సంస్థ స్టోర్‌ను పట్టణ శివారులో ఏర్పాటు చేశారని ఆరోపించారు. సెస్‌లో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషిచేసిన విశ్రాంత ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను గతేడాది నుంచి ప్రస్తుత చైర్మన్ బంద్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో సెస్ విశ్రాంత ఉద్యోగులు వెంకటి, రాజేశ్వర్‌రావు, ఎండీ ఇమామ్‌ద్దిన్, వెంకట్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

సిరిసిల్లటౌన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్‌రావును జిల్లా పార్టీ నేతలు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. స్థానిక నాయకులు అన్నల్‌దాస్ వేణు తదితరలు ఆయనను సన్మానించారు. కొత్తగా రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక బస్సు నడిపించాలి

వేములవాడఅర్బన్: తమ పాఠశాలకు ప్రత్యేక బస్సు నడిపించాలని వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను సిరిసిల్ల కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయ పాఠశాల ఉన్నందున వేములవాడ నుంచి సుమారు వందమంది విద్యార్థులు వెళ్తున్నామని, తమకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

ఘనంగా పోస్టల్ డే

రుద్రంగి: మండలకేంద్రంలో పోస్టల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో రుద్రంగి లయన్స్ క్లబ్ సభ్యులు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ ఆరోగ్య ఉపకేంద్రం భవనంలో కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. కేంద్రానికి సరైన రక్షణ లేకపోవడంతో ఆకతాయిలు కిటికీ అద్దాలు, లైట్లు పగలగొట్టడమే కాకుండా పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. దీంతో ప్రతి బుధవారం ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
గీతాంజలి, వైద్యాధికారి, సెల్ : 7995673249

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఘనంగా డాక్టర్స్ డే



వేములవాడ : వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



ఇల్లంతకుంట పీహెచ్‌సీలో..

వేములవాడ: జాతీయ వైద్యుల దినోత్సవం, చార్టెడ్ అకౌంటెంట్, పోస్టల్ డేను పురస్కరించుకుని వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్లకు, సీనియర్ పోస్ట్‌మాన్‌లకు పూల బొకేలు అందించి సత్కరించారు. కార్యక్రమానికి చార్టెడ్ ప్రెసిడెంట్ గోస్కుల రవి, తీగల వెంకటేశ్వరరావు, ఎంజీఎఫ్ కోళ్ల శ్రీనివాస్, ఎంజీఎఫ్ రాపల్లి శ్రీధర్ జెర్సీ హాజరయ్యారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఈసంపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, వైస్‌ప్రెసిడెంట్ తంపుల సుమన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులను సత్కరించారు. ఆశ్విని ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ జి. సత్యనారాయణస్వామితో పాటు పలువురు డాక్టర్లను సన్మానించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, కమ్మరి శంకర్, లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డాక్టర్స్ డేను నిర్వహించారు. కేక్ కట్ చేసి డాక్టర్ జీవనజ్యోతిని వైద్యసిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ వెంకటరమణ ప్రసాద్, సూపర్వైజర్లు జవహర్, శోభారాణి, పీహెచ్ ఎస్ శాంతాబాయి, గిరిధర్, శారద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

చందుర్తి: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా సిబ్బంది కేక్‌కట్ చేశారు. అనంతరం వైద్యులు సురేశ్‌కుమార్, స్వాతిక, కృష్ణవేణి, రేణుకను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబాద్: పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దినోత్సవం నిర్వహించారు. వైద్యాధికారి గీతాంజలి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

రుద్రంగి: మండల పీఎంపీ వైద్యులు సమావేశమై కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వైద్యుడు హరీశ్‌ను సన్మానించారు. మండల పీఎంపీ, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషిచేయాలి



సిరిసిల్ల అర్బన్: జిల్లాలో ఎమ్మార్పీస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఎమ్మార్పీస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని ముష్టిపల్లి పదో వార్డులో ఎమ్మార్పీస్ జెండా గద్దెకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు బడుగు లింగన్న, ఆవునూరి ప్రభాకర్, ఖానాపురం లక్ష్మణ్, మంగలి చంద్రమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ధరలను నియంత్రించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

సిరిసిల్లటౌన్: ఇసుక ధరలను ప్రభుత్వం నియంత్రించాలని, ఇందిరమ్మ ఇళ్లకు సరిపడా సరఫరా చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టి మాట్లాడారు. 15 రోజులుగా పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రైవేట్ నిర్మాణాలకు ఇసుక అనుమతులు లేకపోవడంతో నిర్మాణాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్మగ్లర్లు ప్రభుత్వ పనులకు ఇస్తున్న ఇసుకను బ్లాక్‌లో రూ.5 వేల వరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లకు 10 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలకు రోజూ ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, తదితర అంశాలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, ఎగమాంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, సూరం పద్మ, శ్రీరామ్ రమేశ్‌చంద్ర, మిట్టపెల్లి రాజమల్లు, రాపెల్లి రమేశ్, నక్క దేవదాస్, జిందం కమలాకర్, బెజగం సురేశ్, సిరిమల సత్యం, కోలా శ్రీనివాస్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోతు లక్పతి నాయక్ అన్నారు. మద్దిమల్ల తండాలో మంగళవారం జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. బుధవారం జవహర్ లాల్ నాయక్ తండా, గురువారం సీతారాం నాయక్ తండాలో జరిగే కార్యక్రమానికి గిరిజనులు హాజరుకావాలని కోరారు.

హుండీ లెక్కింపు వాయిదా

వేములవాడ : వేములవాడ రాజన్న హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. తిరిగి లెక్కించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.